# MASTER C.V.V.

***B.R.T.R. Yoga Samacharam No. 4 - 09***
Editor : ***P.S.R. Sarma***
Associate Editors :
***R. Krishna Murthy, J. Narayana Murthy***

## CONTENTS

Editorial .............................................................. 2

భౌతిక శాశ్వతత్వము .......................................... 3

ఇదీ నా యోగ సాధన ..................................... 13

యోగ పారిభాషిక పదములు – వివరణ ................. 22

May Call Day Celebrations - 2009 ............................ 26

భృక్తరహిత తారక రాజయోగ శతాబ్ధి
ప్రారంభ యోగ సమావేశముల నివేదిక ................... 31

Regular Members 2009 ............................................. 32

**B.R.T.R. YOGA SAMACHARA KENDRAM**
5-63, R.M.S.Colony, **Tadepalli - 522 501.**
Phone : 08645 - 273740, Cell : 9849530824



C.V.V. (June) (2009).p65 Shreesai Graphics Finals 1

## EDITORIAL

ఈ సంవత్సరపు సహస్ర సాధక ప్రార్థనా సమావేశములు సెప్టెంబరు నెల 12, 13 అనగా రెండవ శనివారము, ఆదివారములలో సికిందరాబాదు, పేరడైజ్ సర్కిల్‌లో జూలూరు విశ్వనాధం కల్యాణ మండపము నందు జరుగుచున్నట్లు సెంట్రల్ లోటస్ కాంగ్రిగేషను, కమిటి సెక్రటరీ శ్రీ ఆర్.ఎస్.పి.శాస్త్రి గారు తెలియచేసియున్నారు. వివరములకు శ్రీ ఆర్.ఎస్.పి.శాస్త్రి, సెల్ : 9704173008 గారిని సంప్రదించవచ్చును.

**మూడు వరుసగా జరుగబోవు గ్రహణముల నుండి మానవాళిని రక్షించమని గ్రహణ సమయములో సాధకులు ప్రార్థనలు చేయవలసినదిగా విజ్ఞప్తి. గ్రహణ సమయములో చేయు మంత్రోచ్ఛారణకు మామూలుగా చేయు సమయములో మంత్రోచ్ఛారణ కంటే 100 రెట్లు అధికముగా ఫలితముండునని శాస్త్రము.**

– ఎడిటరు

# భౌతిక శాశ్వతత్వము

## యోగ స్కూలు, ఒంగోలు

## యోగ థియరి – నోట్స్

**– రాజశేఖరుని కృష్ణమూర్తి**

ఇప్పుడు ఒక కొత్త సెంటరు ఏర్పడినది. “అదారిటేటివ్ ఆథెన్టి సిటి” అనే కేంద్రము జాజ్వల్య మానముగా ప్రకాశిస్తుంటుంది. దీనిని గురించి ప్రస్తుతము ఇంతకంటే వివరముగా చెప్పవీలు కాదు. మానవునికి మరణరాహిత్య స్థితి ఇప్పుడున్న శరీరముతో కలిగితే, అది వానికే మాత్రము సుఖకరము కాదు. మన యోగము ప్రకారము నశించని దివ్య పదార్ధములో తయారయిన శరీరము తయారు కావాలి. భౌతిక శాశ్వతత్వము అనే పదమునకు అనేక విధములైన వ్యాఖ్యానములు వినబడుచున్నవి. కాని Physieal lmmortality అంటే భౌతిక నేత్రములతో చూచుటక వీలైన శరీరమని అర్ధము చేసికొనాలి. ఇట్టే ఇనిషియేషన్ లేక యోగదీక్ష తీసికొనుట – అనే దానిని గురించి కూడ భిన్నాభిప్రాయములన్నవి. కేవలము ప్రార్ధన చెప్పి ప్రేయర్ ఫారము ఇచ్చినంత మాత్రమున అది ఇనిషియేన్ కానే కాదు. యోగదీక్ష తీసికొనుటకై వచ్చిన వ్యక్తి యొక్క కుండలినిని తొలిచి (బోర్‌చేసి) దానిని మాష్టర్‌గారి ‘వ్యా’ లేక సంకల్పముతో



C.V.V. (June) (2009).p65 Shreesai Graphics Finals 2

నిం పటమే నిజమైన ఇనిషియేషన్. ఇది ఎలా జరుగునో ఇప్పుడు మీరు తెలిసికొనవలసిన అవసరము లేదు. మాస్టర్ గారి శక్తిలేక కరుణ మనలో వర్కు చేయునపుడు అనేకరకములైన పరిణామములు చోటు చేసుకుంటాయి. కొన్ని అవాంఛనీయ అనుభవాలు కలుగవచ్చును. ఒక కాలువను శుభ్రము చేయున పుడు ప్రధమంగా దానిలోని కాలుష్యము, (మురికి) చెత్త చెదారము అన్నీ బయటికి నెట్టి వేయబడును. సాధకుల విషయములో కూడ ఇంతే. వారి పూర్వజన్మ వాసనలు తొలగింప పడవలసి ఉంటుంది. ఇలా సాధకుని శరీరము, మనసు శుభ్రపరచబడేటప్పుడు, అనేకమైన ఆలోచనలు మంచివి, చెడువి ధారాళముగా వస్తుంటాయి. భయపడనవసరము లేదు. వెనుకటి యోగములలో ఆలోచనలు అణుచుకొనట మనేది ఒక విధానము. మన యోగములో దీనికి భిన్నంగా ఆలోచనలు బయట పడాలి. ఆవిరై పోవాలి. ఇందులకు తార్కాణముగా ఒక సంఘటన వివరిస్తాను. రంగారావు అనే ఒక యోగమిత్రుడు, ఒక ప్రత్యేకమైన వర్కింగ్ వానిలో జరిగేటప్పుడు, నన్ను నానా విధాలుగా దూషించాడు. ఐతేవాడు అలా ఎందుకు చేస్తున్నాడో నాకు తెలియును కనుక మౌనంగా కూర్చొన్నాను మనసులోని కాలుష్యములు బయడపడి ఆవిరై పోవటమనేది ఇలా

జరుగుతుంది. హోమియో వైద్యములో చిన్న మోతాదులలో మందు వాడితే ఫలితము అధికంగా ఉంటుంది. అలాగే మనము ప్రార్ధనలు చేయునపుడు ఆ పదములనుచ్చ రించునపుడు, సూక్ష్మమైన శబ్దతరంగముల వలన వైబ్రేషన్స్ ఎంతో శక్తివంతము గాను, నాజూకుగాను ఉండటములో ఆశ్చర్యమేమి? సుఖవ్యాధుల నివారణకు ఆయుర్వేదములో మెర్క్యురి (పాదరసము) కలిపిన ఔషధములు వాడుట వలన ఆ రోగములు అణచి వేయబడతాయి. మన యోగములో ఇలాంటి రోగములు సమూలంగా నిర్మూలింపబడతాయి. మాష్టర్‌గారిని గురించి ఆలోచనలు వచ్చినంత మాత్రముననే మనలో ఒక విధమైన ఉద్రిక్తత, నరముల జలదరింపు, వైబ్రే షన్స్, ఉత్పనమగుతాయి. స్థూలముగా నున్న నన్ను తలచు కుంటే వాటి తీవ్రత ఇంకా అధికంగా ఉంటుంది. భూమి మీద వర్కు జరగాలంటే ఆ దేవుడు కూడ భూమిపై అవ తరించి మానవరూపము తీసికొనవలసినదే. కనుకనే మాస్టర్ గారు తన సంకల్పము నెరవేరటానికి భూమి మీద అర్హత గల వ్యక్తులను ఎన్నుకొని, వారి శరీరముల ద్వారా, వారిని సాధనములుగా చేసికొని యోగ సిద్ధికై వర్కు చేస్తుంటాడు.

18.5.1933 : మే 28, 29, 30 తేదీలు చాల ముఖ్యము. 29వ తేది గాంధిగారు ఉపవాస దీక్షవిరమించిన



C.V.V. (June) (2009).p65 Shreesai Graphics Finals 3

రోజు యోగస్కూలు, కుంభకోణములో ప్రారంభమైన తేది కూడ అదే. 30వతేది మాష్టర్‌గారికి ఆరిజిన్‌తో లింకు ఏర్పడిన రోజు. వృషభరాశి మధ్యకాలము. ఈ మూడు రోజులలో నేను మీచే చేయించే ప్రార్ధనలు చక్కని ఫలితము నీయగలవు. ఈ మూడు రోజులు ఊరు వదలివెళ్ళవద్దు. 30వతేది రాత్రి 12 గం॥లకు ధ్యానములో జరిగే వర్కింగ్ పరిశీలించండి. 28వ తేది రాత్రి 12 గం॥లకు జరుగు వర్కింగ్‌ను జాగ్రత్తగా గమనించండి. మన యోగ రహస్యము, సృష్టి రహస్యము మీకు అవగతము కాగలదు. మీరు యోగ సాధకులు కాక పూర్వము, మీ జీవితము ఎలా సాగిందో, మీరేమేమి, పనులు చేశారో, అవన్నియు మరచిపొండి. ఇప్పుడు మీది నూతన జీవితము. ఒక ఆదర్శ యోగసాధకుని వలె నడచుకొనండి. మన యోగములో ముఖ్యమైన ఘట్టము, ఎప్పటికి నశించని, శాశ్వతమైన నూతన దేహ నిర్మాణము. భౌతికంగా దైవదర్శనము. అదే సమయములో అన్ని ప్లేన్ల వర్కింగ్ మన ఎరుకకు రావటం చాల గొప్ప విషయము. మన యోగ ప్రిన్సిపుల్స్‌ను శాస్త్రవేత్తలు. (సైంటిస్టులు) వారికి తెలియకుండగనే అనుసరించారు. థర్మామీటరు నిర్మాణ ములో అడుగున గల బల్బులో మెర్క్యురి ఉండటం, ఉష్ణము తాకినపుడు, పైకిలేవటం, దానిని అన్ని వైపుల నుండి చూడ

గలగటం. ఇవన్నియు మన కుండలిని ప్రిన్సిపుల్స్. సాధకుడు డెవలప్ అవుతున్న కొలది, క్రమ క్రమంగా, వాని మానసిక ప్రవృత్తిలో మార్పు వస్తుంది. ప్రేమ, దయ, ఇతరుల ఎడసానుభూతి, ఇతరుల కొరకు తాను బాధపడుటకు సిద్ధపడటం – ఇలాంటి సుగుణములు వానిలో స్థిరపడతాయి. ప్యూర్‌లవ్ (ప్రతి ఫలాపేక్షరహితమైన సహజప్రేమ లేక విశుద్ధ ప్రేమ) ప్రిన్సిపుల్ సాధకునిలో వర్కవుటయినపుడు అతడు ఇతరులలోని మంచినే గ్రహిస్తాడు. ఇతరుల దుర్గుణములు లోపములు వానికి పట్టవు. తాను ప్రేమ స్వరూపునిగా మారి, ఆ ప్రేమను అందరికి పంచి ఇస్తాడు. ఈ స్థితిలో సాధకుడు, దివ్యాను భూతులు పొందగలడు. తనలోని పరబ్రహ్మను గుర్తించగలడు.

ఎట్టి పరిస్థితిలలో కూడ నవ్వులాటకైనా సరే చెడు జరగాలని కాని, చెడు జరగ గలదని కాని ఊహలోనైనా రానీయవద్దు. అందరు మంచివారేనని, అంతా మంచే జరుగుతుందని, ఆలోచించాలి, అనుకోవాలి. యోగ సాధనలో వర్కింగు రూపములో మనలో కలుగు చలనములను నిరోధించరాదు. మాష్టర్ గారియందు పూర్ణ విశ్వాసము ఏర్పరచుకుంటే, ఎట్టి చలనములనైనా నిరోధించాలని అనిపించదు. నీ వర్కింగ్ కాని డెవలప్‌మెంటు గాని డైరెక్టుగా



C.V.V. (June) (2009).p65 Shreesai Graphics Finals 4

మాష్టర్ సి.వి.వి గారి ద్వారా జరుగదు. అంతా నా ద్వారానే జరుగుతుంది. నీవు డైరెక్టుగా వారితో వ్యవహరించలేవు.

19.5.33 : నేను ఎంత ఉన్నత స్థితిని పొందినను (మాష్టర్ సి.వి.వి గారితో తాదాత్మ్యమును చెందినను) "నేను భూమిపై ఉన్నాను" అనే విషయము నేనెప్పుడు మీ కొరకు జ్ఞాపకము చేసుకుంటూ ఉంటాను, అలా కానిచో నేను మీకు అందుబాటులో ఉండచాలను. మీ మాదిరిగానే నేను కూడ భౌతిక పరిస్థితులకు లోనయి యిబ్బందుల పాలవుతుంటాను. భూమిపై ఉన్నప్పుడు మానవ సహజముగానే వ్యవహరించవలసి ఉంటుంది. ప్రతి మానవుడూ, చిన్నవో పెద్దవో చిక్కులకు లోనవుతుంటాడు. అంత మాత్రమున మనము దిగజారి పోవటమేనా? వానిని లెక్క చేయక స్థిరంగా ఉండాలి. అంతా మాష్టర్ గారికి వదిలివేయాలి. యోగ సాధకులైతేనేమి, వారు కూడా ప్రాపంచికంగా అన్ని అనుభవాలు పొందవలసినదే. నేనెంత గొప్పవాడినయినా నేను కూడ, మీవలెనే కష్ట సుఖాలు అనుభవించక తప్పదు. ఒక్కొక్కసారి నీలో మానసిక పవిత్రత స్థిరపడటానికి, కొన్ని పరిస్థితులద్వారా, నీలో ఎడ్జస్ట్‌మెంట్స్ జరుగవలసి ఉంటుంది.

నాతోటి మీడియమ్స్ విషయములో కూడ నేను ఎట్టి పరిస్థితులలోను సానుకూలంగానే ఆలోచిస్తుంటాను. ఎందు

కంటే వారి ఆలోచనలు, నా ఆలోచనలు భిన్నంగా ఉన్నప్పటికి, వారిలోను నాలోను పనిచేస్తున్నది మాష్టర్‌గారే కదా! ఒక్కొక్కసారి విచిత్రంగా నా కళ్లు మద్యము త్రాగిన వాని కళ్లలాగా ఉంటవని కొందరు సాధకులు చెపుతుంటారు.

ఒలిడియర్ – 3 “డిప్ డీప్ ...... వర్టిక్ లెవెల్స్ మీట్ సెంటర్స్” ఈ ప్రార్థన చేసేటప్పుడు, మొదట చెడ్డ ఆలోచనలు వచ్చి, ఆ తరువాత విశుద్ధమైన ఆలోచనలు వస్తుంటాయి. ఈ మార్పును గురించి మనము పట్టించుకొన కూడదు.

నిన్ను గురించి నీవు స్వచ్ఛంగా చెప్పనవసరము లేదు. నీ నడవడియే నిన్ను గురించి తెలియచేయాలి. ఒక్కొక్కసారి గొప్ప మేధావులు కూడ అనాలోచితంగా పిచ్చివాళ్లలాగా ప్రవర్తిస్తుంటారు. మనకు మాస్టర్‌గారి రక్షణ నిత్యము తోడు నీడలాగా ఉంటుంది. ఒకప్పుడు మీడియమ్స్ మాస్టర్‌గారి కరుణను ఉధృతంగా వరదలాగా గ్రహించి ఇతరులకు దానిని బిందువులుగా పంచి ఇచ్చేవారు. ఇప్పటి సంగతి వేరు. ఇప్పుడు గ్రహించటం అపరిమితంగానే, ఇతరులకు పంచి ఇవ్వడం కూడా అధికంగానే. అనగా సాధకులు డెవలప్ అవుతున్న కొలది. వారిలో మాస్టర్‌గారి గ్రేస్‌ను (కరుణను/ శక్తిని) గ్రహించే శక్తి బాగా, పెంపొందుతుంటుంది. దానిని గ్రహించే శక్తి పంచి ఇచ్చే శక్తి కూడా ఇలాగే పెరుగుతుం



C.V.V. (June) (2009).p65 Shreesai Graphics Finals 5

టుంది. కష్టాలు వచ్చినప్పుడు, మనము క్రుంగిపోవలసినదేనా? అలా కాదు. మనము వీటికి అతీతంగా ఉండాలి. మాష్టర్‌గారి మీద భారము వేసి నిశ్చింతగా ఉండాలి. నా విషయము చూడండి, నా మీద ముగ్గుర దావా వేశారు. కోర్టులో ఇవి తేలవలసియున్నవి. ఐతే ఏమిటి? ఏమి జరుగుతుందో చూద్దాము ఓరిమితో ఉండటమే మనము చేయవలసిన పని. మీలో ఉత్తీర్ణత పొందాలని ఎంత ఎక్కువగా ఆసక్తి కలిగి, అదే ధ్యాసలో ఉంటారో, అదే లెవెల్‌లో దాని ఫలితముంటుంది. నా ద్వారా ప్రకటింపబడుతుంది. ఇలా జరగటం వల్ల యోగానికి, ఇతర సాధకులకు ప్రయోజనం చేకూరుతుంది. ఒకప్పుడు వ్యక్తులు వారి సమస్యల పరిష్కారానికి నానా బాధలు పడేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది ప్రజలు సంఘటితమై, అందరి సమస్యలు తీరటానికి కలసిమెలసి కృషి చేస్తున్నారు. సోషలిజం (సమానత్వం) కో ఆపరేషన్ (సహకారభావము) ఈ ఉద్యమాలకు ఆధార భూతముగా నున్నవి. కొన్ని శబ్దములు పవిత్రమైనవి. శక్తి వంతమైనవి. అట్టివాటిని, అశేష జనానీకము, అర్థము తెలియకపోయినా ఉచ్చరించటం వల్ల తత్ఫలితంగా అనుకూల పరిస్థితులు ఏర్పడగలవు. 1918లో గాంధీగారు ‘ఖద్దరు’ నాన్ వైలెన్స్ అను పదాలను తన ఉద్యమానికి, మూల సూత్రములుగా

చేసికొని, విజయం సాధించారు. కాని ఈ పదములు మాష్టర్ 1910లో స్థాపించిన మన యోగములోని కొన్ని కీలక శబ్దములు (code words) అర్థము తెలియకపోయినా వానిని ఉచ్చరించటం వల్ల సత్ఫలితము లభిస్తుంది. మన యోగ ప్రేయర్స్ కూడ అంతే.

శ్రోతలలో, అనురక్తిని, ఆనందాన్ని మానసికోల్లాసాన్ని, వైబ్రేషన్స్‌ని కలిగించే సంగీతమే మనోరంజకమైనది. మనకు ఇలాంటి వానివల్ల ప్రయోజమున్నది. మన యోగము పురోగమిస్తున్న కొలది, విజ్ఞాన శాస్త్రములో వినూత్న పరిణామములు, పరిశోధనలు చోటు చేసికొన గలవు. నా శిష్యులుగా మీ అందిరికి కూడ యోగవిధానములోని ముఖ్య ప్రక్రియలు అనుభూతము కావాలి. అవే మన మాస్టర్‌గారి కరుణను గ్రహించుట నిలువ ఉంచుకొనుట ఇతరులకు మాష్టర్‌గారి కరుణను పంచి ఇచ్చుట. మాష్టర్‌గారు మమ్ములను (మీడియమ్స్‌ను) తనంత వానిగా చేశారు. ఇప్పుడు నేను కూడా ఇదే విధంగా మిమ్ములను నాతో సమానముగా డెవలప్ చేస్తున్నాను. మాష్టర్ గారి 'ఫ్లో' (గ్రేస్, – కరుణ)ను రిసీవ్ చేసికొనటంలో కూడ ఒక రిధమ్ (లయ బద్ధమైన ఏర్పాటు ఉంటుంది. (జాగ్రత్తగా పరిశీలించుకొనండి.)

ట్రీట్‌మెంటు విధానములో, నీకు, రోగి సంబంధీకులకు,



C.V.V. (June) (2009).p65 Shreesai Graphics Finals 6

రోగ నిర్ణయమును గురించి భిన్నాభిప్రాయములుండవచ్చు. వారితో చర్చవద్దు. సైలెంట్‌గా వర్కు చేయాలి. సర్వము మాష్టర్‌గారికే నివేధించుకోవాలి. మన యోగములో మూడు ముఖ్యమైన పరిణామములు (సంఘటనలు) ఉన్నవి. 1) మానవ కల్యాణము కొరకు మాష్టర్‌గారు, భూమిపై అవతరించి నూతన యోగమును ప్రారంభించుట. 2) మాస్టర్‌గారు తన మీడియములలో స్థిరపడుట. 3) యోగములో చెప్పబడిన ఆరు ఒప్పందములు. మానవ శరీరము బాగుగా ఘనీభవించిన స్థితి కనుక, దానిలో అన్ని ప్లేనులు చోటు చేసికొనినవి. విశ్వములో మెంటల్ ప్లేను, బుధ్ధిక్ ప్లేనులు రెండు కూడా రాశిమండలములోనే యున్నవి. నిర్వాణిక ప్లేను ఈ మండలములో లేదు.

(యోగస్కూలు, ఒంగోలు – థియరి నోట్స్ సమాప్తము)

## ఇదీ నా యోగ సాధన

దామరాజు శ్రీనివాసరావు,
హైదరాబాదు.

18.7.2000 వతేది సాయంత్రము సుమారు 5:15 ని॥లకు నాకు యోగములో చేరు అదృష్టము కల్గినది. శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తి గారు Initiation ఇచ్చినారు. Touch ఇచ్చినారు. తలఅంతా భారముతో వెనుకకు వ్రాలినది. కొంచెంసేపటి తర్వాత యధాస్థితికి వచ్చినది. 6 గంటలకు గురువుగారు, భరద్వాజ అను మరియొక యోగమిత్రునితో జనరల్ ప్రార్థన చేసుకున్నాను. తర్వాత రోజు ఉదయం G.P. ఇంటిలో చేసుకుంటున్నప్పుడు గురువుగారి voice వినిపించింది. "Practice ఎలా ఉన్నది" అని అడిగారు. బాగుందండి అని చెప్పాను.

August 4th MASTER గారి జన్మదిన సందర్భముగ గురువుగారు, సుబ్రహ్మణ్యం, భరద్వాజ మరియు దామోదర్ అను యోగ మిత్రులు కుంభకోణము వెళ్ళారు. నేను వెళ్ళలేక పోయినాను. ఆ రోజులలో నేను సుబ్రహ్మణ్యం, భరద్వాజ కలసి హైదరాబాద్‌లో Liberty దగ్గర రూమ్‌లో ఉండే వాళ్ళము. అక్కడి నుండి సికింద్రాబాద్ కార్ఖాన దగ్గర వున్న గురువుగారి ఇంటికి వస్తుండేవారము. వారందరు కుంభకోణం వెళ్లటం వలన నేను గురువుగారింటికి వెళ్లి ప్రార్థన చేసుకున్నాను. 2,3 రోజుల ముందు G.P లో గురువుగారి పాదములు, మోకాళ్ల నుండి పాదముల వరకు Gold colour లో మెరసిపోతున్నవి. ఆపై



C.V.V. (June) (2009).p65 Shreesai Graphics Finals 7

భాగము నాకు కన్పడటం లేదు. కుంభకోణములో పి. సుబ్బారావు (కావలి సుబ్బారావు) గారికి K.M. గారు, వారి పాదముల వద్ద గురువుగారు Gold Colour లో కన్పడ్డారు. గురువు గారిని గురించి ఒకే సమయంలో వేరువేరు ప్రదేశములలో ఇద్దరికి ఒకే రకమైన అనుభూతి అని సంతోషించాను.

యోగంలో చేరిన నెలరోజుల్లో Aug. conterence కు పిడుగురాళ్ల వెళ్ళటం జరిగినది. General compartment లో ఉన్నాను. అంతలో ఒకతను సిగరెట్ కాలుస్తున్నాడు. అతని ప్రక్కనే ఉన్న ఒక ముసలావిడ అరుస్తున్నది సిగరెట్ ఆపమని, నాలో ఒక ఆలోచన బయలుదేరింది. పంతులు గారు సిగరెట్ కాలుస్తారు కదా! దానిని అధిగమించి మరొక ఆలోచన. ఇటువంటి సమయంలో వారు ఆ వాసనను Cent వాసనగా మారుస్తారు. ఇతరులను ఇబ్బంది పెట్టరు అని. కొంచెం సేపయిన తర్వాత నిజంగా సెంట్ వాసన వస్తున్నది. నేను అంతగా గమనించలేదు. చాలా అధికమయింది. నాకు కొంచెం భయము, ఆశ్చర్యము కల్గినది. ఏమైనా పొరపాటు జరిగినదా నా వలన అనుకుంటున్న సమయంలో ఒకతను పెద్ద పెట్టెను కదిలిస్తున్నాడు. అన్ని సెంట్ సీసాలు. Reverse లో పెట్టటం వలన leak అవుతున్నది. అప్పుడు MASTER గారి గురించి మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి అనుకున్నాను. డి.దుర్గాప్రసాద్, సుజన అను యోగ దంపతులతో కలసి యోగ స్కూల్‌కి చేరుకున్నాను. యోగ స్కూల్ వాతావరణము చాలా

బాగున్నది. అందరము కలసి భోజనం చేసి మిద్దెలో పడుకున్నాము. యోగ విషయములు డి.పి. చెబుతుంటే వింటున్నాను. కొంచెం సేపయిన తర్వాత వారు నిద్రపోతున్నారని గమనించి రెండు చేతులు హృదయం మీద పెట్టుకొని పంతులు గారి పటం దగ్గర పడుకున్నాను. కొద్ది సేపట్లో ఒక దృశ్యము కన్పడింది. 4,5 అడుగుల ఎత్తులో ఆదిశంకరాచార్యుల వారు నన్ను చూసి నవ్వుతూ కన్పడినారు. పెద్ద ఆదిశేషువు పడగ విప్పి పాన్పులాగ కన్పడింది పాన్పులో. ఎవరూలేరు. నేను అది ఎక్కి అక్కడి నుంచి చుట్టూ చూస్తున్నాను. నక్షత్రాలు ఇంకా ఏవో కన్పడుతున్నవి. విశ్వమునంతా చూస్తున్నట్లనిపించినది. కళ్లు తెరచి ఇస్తే అంతా యోగస్కూల్ ఆవరణము. తర్వాత రోజు G.P. లో Grace తలమీదకు రావటం observe చేసాను. Grace అంటే ఇట్లా వుంటుందని అప్పుడు నేను చాలా స్పష్టముగా తెలుసుకున్నాను. యోగ వర్కింగ్ observe చేసుకుంటున్నాను. యోగములో చేరిన మొదటి రోజుల్లో 'అనేకమైన అనుభవములు వస్తుంటాయి. వాటికి అంత ప్రాధాన్యమివ్వక MASTER గారితో Identification చేసుకుంటూ ముందుకు సాగిపోతుండాలి" అని తరచుగా గురువుగారు చెబుతుండేవారు. ఆ విధముగనే నేను, నా తోటి యోగమిత్రులు సాధన చేయుచున్నాము. యోగ వర్కింగ్, జరుగు విధానము అర్థము చేసుకొనగల్గుతున్నాను. మొదటి రోజుల్లో శిరస్సు మీదను, చేతుల యందును మిగతా శరీర భాగముల యందు జరుగుతుండేది. తరువాత వెన్నెముక



C.V.V. (June) (2009).p65 Shreesai Graphics Finals 8

యందు అధికమయ్యెను. ఒక క్రమపద్ధతిలో వర్కింగ్ జరుగుతున్నది అని తెలుసుకొనుటకు కొంత సమయము పట్టినది.

ఒక రోజుప్రాక్టీసులో వెన్నెముక చివరిభాగమున కదలికను గమనించితిని. అది సూదిమొనతో చిన్నగ గుచ్చితే ఎట్లా ఉండునో అట్లా ఉన్నది. ఇలా జరుగుతున్నప్పుడు నేను straight గా కూర్చొనలేకపోయేవాడిని. కొంచెం కష్టముగా ఉండేది. ఒక ప్రక్కకు తిరిగి కూర్చొండేవాడిని. తరువాత కొంత కాలమునకు Adjusr అయ్యెను. ఏమియు కష్టము లేకపోగా straiaght గా కూర్చొనేవాడిని. తర్వాత vibrations మొదలైనవి. straight గా పైకి ప్రయాణించలేక వెంటనే bend అయినవి. తర్వాత కొంత కాలమునకు bend అగుట తగ్గిపోయి వెన్నెముకకు ఒక ప్రక్కగా పైకి ప్రయాణించేవి. ఒక్కోసారి కుండలిని నుండి వాయు రూపములో బయటకు వస్తున్నట్లు గమనించితిని. బుడగలోని గాలి, బుడగ మూతిని విప్పినప్పుడు గాలి ఎట్లా బయటకు వస్తుందో అట్లా ఉండేది. అయితే మొదట్లో ఈ process ఒక నిముషము మాత్రమే జరిగేది కాదు. కొన్ని సార్లు 30ని॥లు, ఆపైన కూడా పట్టేది. ఇలా జరిగిన తర్వాత కొద్ది రోజుల వరకు మానసిక స్థితి కొంచెం ఊగిసలాడుతున్నట్లుండేది. తర్వాత Adjust అయ్యేది.

కొంత కాలము తరువాత ఉఛ్వాస, నిర్వాసలు జరుగునప్పుడు కుండలనీ పరిమాణము నందు మార్పును గమనించితిని. గాలి

లోపలకు పీల్చినప్పుడు కుండలినీ పరిమాణము పెద్దది (వెడల్పుగా) అయినది. బయటకు గాలి వదలినప్పుడు మరల యథాస్థితికి (చిన్నదిగా) వచ్చేది. అప్పుడప్పుడు ఇలా జరుగుతుండేది. తర్వాత కొద్దికాలమునకు, కుండలినిని ఎడమవైపుకు ఒక Force, కుడివైపుకు ఒక Force పట్టి లాగినట్లు గమనించితిని.

అప్పుడప్పుడు కుండలిని ఎడమవైపు, కుడివైపు అని రెండు భాగములుగా విభజింపబడినట్లుండి ఒక్కొక్కసారి వర్కింగ్ ఎడమవైపు మాత్రమే జరుగుతుండేది. మరియొకసారి వర్కింగ్ కుడివైపు మాత్రమే జరుగుతుండేది.

మణిపూరకము వద్ద ఎడమవైపుకి ఒక Force కుడివైపునకుఒక Force పట్టి లాగినట్లు గమనించితిని.

వెన్నెముక పై భాగమున హితు దగ్గర Vibrations start అయినవి. అవి అన్ని వైపులకు విస్తరించినవి.

25-Aug-2002 తేదిన సుకృత యోగం చేసుకుంటున్నాను. మూలాధారం నుండి Vibrations start అయినవి. ఇవి పైకి వచ్చి నుదురు భాగము మీదకు ప్రయాణించినవి. మూలాధారం దగ్గర వున్న Vibrations, నుదురు భాగము మీదకు వచ్చినవి రెండు ఒకటే. కాని ఈ రెంటికి గల connection తెలియడం లేదు. మధ్యలో Dis connected గా వున్నది. కాని Both are same. (రెండు ఒకటే)

21-Aug-2002 తేదిన పంతులు గారి Photo ముందు కూర్చొని సాధన చేస్తున్నాను. గురువుగారి రూపము పంతులు



C.V.V. (June) (2009).p65 Shreesai Graphics Finals 9

గారి Photo లో కన్పడింది. గురువుగారి రూపము పంతులు గారి రూపమును పూర్తిగా కప్పివేసినది. స్పష్టముగా గురువుగారి రూపము కన్పడినది. తరువాత పంతులు గారి శిరస్సు గురువుగారి కుడివైపుకు కదలి నన్ను చూస్తున్నట్లు కన్పడింది.

2-Aug -2003 సాయంత్రము Aug conference కు కుంభకోణం బయలుదేరాము. 3వ తేది సాయంత్రము సుమారు 5.30ని॥లకు యోగస్కూల్ నందు ప్రవేశించితిమి. ఇదే నేను మొదటిసారి కుంభకోణం వెళ్లటము. K.M. గారి Photoముందు కూర్చొన్నాము. K.M. గారి వైపు చూసాను. అంతే Grace work start అయినది. Grace వెన్నెముక యందు ప్రవేశించి మూలాధారమునకు చేరి అక్కడ కుండలిని యందు ప్రవేశించినది. ఆ రోజు రాత్రి కలలో ఎవరో వెన్నెముక క్రింద touch చేసారు. vibrations start అయినవి. నేను తట్టుకోలేక పోతున్నాను వదలండి వదలండి అంటూ పెద్దగా కేకపెట్టాను. అయితే బయటి వారికి విన్పించలేదు. నేను నిద్రనుండి లేవలేదు. పై విధముగ నాలోని వర్కింగ్‌ను గమనించితిని. అయితే కుండలిని గురించి ఒకే సందేహము కలదు. కుండలిని కొంచెం కదిలినను, ఒక అంగుళం పైకి లేచినను సమాధి స్థితి కల్గునని చెప్పగా వినియుంటిని. మరి నాలో ఈ vibrations ఎలా పైకి వెళ్లుచున్నవి అని సందేహము కల్గినది. మాస్టర్ గారి దయ వలన నాలో ఒక సంతృప్తికరమైన సమాధానము ఏర్పడినది. సూర్యకిరణములలోని శక్తిని గ్రహించి భూమి మీద కల

జీవరాశులు మనుగడను సాగించుచున్నవి. సూర్యభగవానుని స్వయముగా ఈ భూమిమీద ప్రత్యక్షమగుట సహజముగా సంభవించేది కాదు. అదే విధముగా సాధకుని Develop అవుతున్న క్రమములో కుండలిని vibrations అనుభూతము అగుచున్నవి. అంతేకాని కుండలిని పూర్తిగా పైకి ప్రయాణించి సహస్రహారమును చేరుతున్నవి అని కాదు. అది చిట్టచివరి దశ. దానికి సుషుమ్న formation, ఇంకా చాలా formations కావాలి.

**Treatment process :** 26.4.07. నిన్న నాకు జ్వరం వచ్చినది. ఈ రోజుకి Normal కి రావటంతో G.P. కి గురువు గారి వద్దకు వెళ్ళాను. Treatment prayer చెప్పి Touch చేసారు. నాకు Treatment prayer చెప్పటం ఇదే మొదటి సారి. నమస్కారం చెప్పిన తర్వాత ట్రీట్‌మెంట్ process ఎలా వర్కవుట్ అయిందో తెలిసిందా అని అడిగారు. నేను కొంచెం ఆలోచిస్తూ 'అ' అని అన్నాను. అప్పుడు నాకు ఒక విజన్ వచ్చినది. Touch చేస్తున్న గురువుగారి ఉంగరపు వేలుకు ఒక బంగార ఉంగరం వచ్చినది. తరువాత అన్ని వేళ్లకు వచ్చినవి చాలా కాంతివంతమైన రంగులలో మెరుస్తున్నవి. Touch తీసివేశారు. ఉంగరాలు అలానే నాతలమీద ఉండిపోయినవి. అవన్నీ కలసి ఒక బంగారు తొడుగును ఏర్పరిచినవి రక్షణ కవచంలా.

**Earth mouldings :** పిడుగురాళ్లలో యోగ కాన్ఫరెన్స్‌లో గురువుగారు Earth moulding prayers చేయిస్తున్నారు. నాకు



C.V.V. (June) (2009).p65 Shreesai Graphics Finals 10

ఒక విజన్ వచ్చినది. నా ముందు గుండ్రటి ఆకారము (బంతివలె) కన్పడెను. క్రింద భాగమున మూతవలె తెరుచుకొనెను. నేను అందులో ప్రవేశించితిని. మూత మూసివేయబడెను. అది చాలా పెద్దది అయ్యెను. నా రూపము పెద్దది అగుట ప్రారంభము అయ్యెను. తల ఈ గ్లోబు యొక్క పై భాగమునకు Touch అయినది. కొంచెంసేపు అయిన తరువాత ఒక దేవతామూర్తి (ఆంజనేయ స్వామి) ఈ గ్లోబు చుట్టూ తన ఆయుధమును ధరించి గుండ్రమగ తిరుగుచుండెను. ఇంతలో ఒక పెద్దరాయి కొండవలె ఇటువైపు వచ్చుచుండెను. ఆ దేవతామూర్తి ఎడమచేతితో ఆ కొండను గట్టిగా విసిరి వేసినాడు. అది చాలా దూరము పోయెను మరల యథాతథముగ తిరుగుచుండెను. ఈసారి ఒక నల్లటి మేఘము ఇటువైపు వచ్చుచుండెను. ఆ మేఘము ఆ దేవతను ఢీ కొట్టెను. ఎంతో శక్తివంతముగ నున్న ఆ తేజోమూర్తి శక్తిని కోల్పోయెను. అతను అక్కడినుండి పైకి ప్రయాణించెను. తిరిగి మరలా అమితమైన శక్తిని పొందెను. గ్లోబు చుట్టూ యథాతథముగా తిరుగుచుండెను.

**ప్రాక్టీసులో కలిగిన విజన్ :**

గురువుగారు, నేను ఒకసారి ఆకాశమునందు చాలా పైకి ప్రయాణించుచున్నాము. చాలా దూరమ పైకి ప్రయాణించిన తర్వాత నేను ఇంక ప్రయాణించలేక పోవుచున్నాను. అప్పుడు గురువుగారి రూపము చాలా పెద్దది అయినది. ఎంత పెద్దది అంటే ఆయన పాదము ఆరు అడుగుల అంత పొడవు అయినది.

నేను ఆ పాదము మీద పడుకున్నాను. మరలా ప్రయాణము సాగించితిమి. అక్కడి నుంచి మరియొక లోకము వద్దకు చేరితిమి. దానిలోకి ప్రవేశించవలెనన్న పూర్ణ మానవుడై ఉండవలయును. లేనిచో ప్రవేశించుటకు వీలుకాదు అని నాకు వినబడెను. కనుక ఇద్దరము, క్రిందికి దిగి వచ్చితిమి. అప్పుడు గురువుగారు, అమ్మగారిని తీసుకొని పైకి వెళ్లిరి. అప్పుడు ఆ పైన వున్న లోకమునకు వారు ప్రయాణించిరి అని అనుకొంటిని. ఒక మహర్షి తపస్సు చేసి మహేశ్వరుని మెప్పించి పరుసవేదిని పొందెను. చాలా సంతోషముతో ఇంటికి వెళ్లి తన భార్యను పిలచి కొన్ని ఇనుపముక్కలను తెమ్మని చెప్పి వాటిని బంగారముగా మార్చెదనని పలికెను. ఆమె తెచ్చిన ఇనుపముక్కలను పరుసవేదితో తాకించెను. కాని అది బంగారముగా మారలేదు. అంతట అతనికి చాలా కోపము కల్గి మరలా పరమేశ్వరుని ప్రార్థించెను. పరమేశ్వరుడు ప్రత్యక్షము కాగా జరిగిన సంగతి తెలిపెను. పరమేశ్వరుడు నవ్వి ఇట్లు పలికెను. “నాయనా! ఆ ఇనుప ముక్కలను మరల పరీక్షించి వాటికి గల తుప్పును తొలగించుము. ఆ తరువాత పరుసవేదితో తాకించుము” అని పల్కెను. ఆ మహర్షి అలా చేసెను. అవి బంగారముగా మారెను. అదే విధముగా సాధకునికి ఎన్ని అనుభవములు, శక్తియుక్తులు కల్గినను అవి అన్నియు మాస్టర్‌గారి కరుణ వలన కల్గినవే. కావున సాధకుని మనస్సు అత్యంత పవిత్రత కల్గి గర్వము, అహంకారములకు, కీర్తి



C.V.V. (June) (2009).p65 Shreesai Graphics Finals 11

ప్రతిష్టలకు తావివ్వక మాస్టర్‌గారి యందు వినయ, విధేయతలతో అచంచలమైన నమ్మకము కల్గి వుండాలని భావించితిని.

"The Consciousnero of the MASTER"

"The ability (stability) to do (Continue) The practice"

అని అనుకుంటూ ఉంటాను.

మాస్టర్ నమస్కారమ్

# యోగ పారిభాషిక పదములు - వివరణ

## ఆల్‌బిట్

**– ఆర్.కె.మూర్తి**

‘ఆల్‌బిట్’ అను పదమునకు’ దేనితో సంబంధములేనిది” అని అర్థము. మాస్టర్ యం.టి.యే గారిచే మాస్టర్ సి.వి.వి.గారికి వారు శరీరము చాలించిన తరువాత, నిర్దేశింపబడిన స్థానము ‘ఆల్‌బిట్’. మాస్టర్ గారు శరీరము చాలించిన తరువాత 10 రోజులకు 22, జూన్ 1922, తేదిన కంజీవరవలో (కంచి) మదర్‌కు ఒక అనుభవము కలిగెను. యం.టి.ఏ గారు సి.వి.విగారు వారికి కనబడిరి. సంభాషించు కొనుచుండిరి. ఆమెకు వారి నిశ్శబ్ద సంభాషణ అర్థమగుచునే ఉండెను. మాస్టర్‌గారికి యం.టి.ఏ గారి సలహా ఏమన "Mercury Manufcture Superior Ether covering".

(ప్యూర్ మెర్రిలైప్ రూపము (ఈథరిక్‌బాడి) తగు సాంద్రత బరువు వహించి భూమిపై స్థిరపడటానికి సుపీరియర్ మాన్యు

ఫేక్చుర్డ్ మెర్క్యురి (పాదరసము) కవరింగ్ కావలెను అప్పుడు ఆ రూపము భౌతికముగా భూమిపై నిలచును.

మాస్టర్స్ నోట్స్‌లో (అక్టోబరు 31 1920) ఆల్‌బిట్‌ను గురించి ఇట్లు చెప్పబడినది.

(ప్రారంభము నుండి అన్ని రకములైన వసతులతో నా నివాసము కొరకు ఆల్‌బిట్ ఏర్పాటు చేయబడినది. ఇది ఒక ఉన్నతమైన ప్రదేశము. ఇప్పుడు ఈ 'ఆల్‌బిట్' అను ఈ ప్రదేశమును నీకు శాశ్వతముగా కేటాయించడమైనది.)

సృష్టి విధానమును గురించి మాస్టర్‌గారు అనేక చిత్రములు నోట్‌చేసియున్నారు. వానిలో ఆల్‌బిట్ స్థానమ 1 యం.టి.యే స్థానమునకు దిగువనున్నట్లు చూపబడినది.




ఆల్‌బిట్ మాస్టర్‌గారి స్థానము. ఆది పరబ్రహ్మము మాస్టర్‌గారి రూపములో యం.టి.ఏ. అను సగుణ పరబ్రహ్మములో నిలవబడి, నూతన యోగ కార్యక్రమమును నడుపుచున్నారు.

1920, అక్టోబర్ 24, 26 తేదిలలో వ్రాయబడిన మాస్టర్స్



C.V.V. (June) (2009).p65 Shreesai Graphics Finals 12

నోట్స్‌లో "జడ్జిమెంటు థియరి" అను శీర్షికన కొన్ని విషయములు తెలియచేసినారు. రీచింగ్ డే (యోగము సిద్ధించు రోజు) కు ముందుగా కొన్ని అనూహ్యమైన మార్పులు, సంఘటనలు జరుగగలవని తెలుపబడినది. 27వ తేదిన చంద్రగ్రహణ సందర్భముగా మాస్టర్‌గారు స్పెషల్ ప్రేయర్స్ చేయించిరి. వాని ఫలితములు గ్రహ మండలమునకు పంచి ఇవ్వబడెను. 26వ తేది డైరిలో ఇలా ఉన్నది. ఆల్‌బిట్ లెవెల్ దాని ఒరిజినల్ స్థానము నుండి ఈథరిక్ లెవెల్‌కు దిగివచ్చినది) ఈ రోజు గ్రహణ కాలములో 1000 రెగ్యులేషన్స్ యొక్క ఫోర్స్, ప్లానెటరి నుండి ఆల్‌బిట్‌కు ఫోకస్ చేయబడినది. అందువలన భూమికి (సాధకులకు) యోగ సిద్ధిని గురించిన వివరములు అందించబడును.

ఆల్‌బిట్ ఫారములో 360 డిగ్రీలకు 360 హుక్సు (కొక్కెములు) ఏర్పాటు కావలసియున్నది. అన్నింటి ఏర్పాటు పూర్తి కాలేదు. 200 పూర్తిఐనవి. ఇంకా 160 పూర్తి కావలెను. ఈ పని $3^1/_2$ రోజులలో పూర్తి యగును. అప్పుడు ఫిజికల్‌లో యోగము పూర్తిగా వర్కవుటు కాగలదు.

ఆల్‌బిట్ నుండి భూమికి 74 కనెక్షనులు ఏర్పడును. ఒక్కొక్క కనెక్షన్, ఒక్కొక్క హుక్‌కు అనుసంధానించబడును. వీనిలో ఏ ఒక్క మీటనైనా (ఎలక్ట్రిక్ స్విచ్ బోర్డులోవలె) మాస్టర్‌గారు తాకిన, భూమిపై నున్న ఏ మీడియమునకు అది కనెక్టు చేయబడియున్నదో, ఆ మీడియమ్ తక్షణమే ఆల్‌బిట్ లెవెల్‌కు ఉద్ధరింపబడును.

బహుశా కనీసము 5 సం॥ సాధన చేసి శరీరము వదలిన మీడియముల విషయములో వారి ఈథరిక్' విఘటన కాక, మాస్టర్ లెవెల్‌లో స్థిరపడుదురు అనే భావనకు మాస్టరుగారు చెప్పిన సంఘటన సరిపోవుచున్నదని నా భావన. పై వివరములను బట్టి ఆల్‌బిట్ ప్రస్తుతము ఈథరిక్ లెవెల్ (ప్లేన్) నుండి పనిచేయుచున్నది. "ఈథరిక్ ప్లేన్‌లో హయ్యస్ట్ మహాపర నిర్యాణిక్ లెవెల్" సృష్టికి, మానవునికి శాశ్వతత్యము కల్పించుటకై మాస్టర్‌గారు, ఈ స్థానము నుండి భృక్తరహిత తారక రాజయోగ కార్యక్రమమును వర్కవుట్ చేయుచున్నారు.

మానవుని శరీరములో ఆల్‌బిట్ స్థానము బ్రహ్మ రంధ్రమునకు కుడి భాగమున నున్నది. ఇదే మన శరీరములో మాస్టర్ గారి స్థానము. ఇచ్చట నుండి నూతన దివ్య శరీర నిర్మాణము కొరకు జరుగవలసిన కార్యక్రమమును, మాస్టర్‌గారు గైడ్ చేయు చున్నారు. ప్యూర్‌మెట్రిలైఫ్ రూప నిర్మాణము పూర్తి చేయవలసి యున్నది. మాస్టర్స్ 'ప్యూ'తో నింపబడిన మన కుండలినియే! ఇది మాస్టర్‌గారి గైడెన్స్‌లో పనిచేయును ఈ దివ్య స్వరూప నిర్మాణమునకు కావలసిన పదార్థము మనలో నుండియే తీసికొనబడును కాని బాహ్యము నుండి కాదు. ఇది అత్యంత సున్నితము అగు యం.టి.యే మాటర్‌తో నిర్మింపబడును. నూతన శరీర నిర్మాణము పూర్తి కాగానే ఆల్‌బిట్ అవసరము తీరిపోవును కనుక అది రద్దగును. ఇది, ఒక మహాకార్యక్రమము సక్రమముగా జరుగుటకై, నిరంతరము పర్యవేక్షించు ఒక అధికారి



C.V.V. (June) (2009).p65 Shreesai Graphics Finals 13

కొరకు టెంపరరిగా ఏర్పాటుకాబడిన గుడారము లాంటిది. నిర్మాణము పూర్తికాగానే టెంట్ తీసివేయుట జరుగును. ఆల్‌బిట్ విషయము కూడా ఇంతే!

"మాస్టర్ సి.వి.వి నమస్కారమ్"

## MAY CALL DAY CELEBRATIONS – 2009

శ్రీ పాంచాల పురుషోత్తం గారి ఆధ్వర్యంలో నడుపబడుతున్న Master C.V.V. Yoga Centre, మైత్రేయ, Vasavi Nagar, Vijayawada తరపున మే కాల్‌డే సమావేశములు, "నల్లూరి సత్యనారాయణ మున్సిపల్ పార్కు యోగ ధ్యాన మందిరంలో ది. 29-5-2009 శుక్రవారం నాడు వైభవంగా జరిగినాయి. సుమారు 125 మంది సాధకులు ఆ రోజు సమావేశములో పాల్గొన్నారు.

ఉదయం 6.00 గం॥ల నుండి 6-45 వరకు ప్రేయర్ జరిగినది. అనంతరం శ్రీ పురుషోత్తం గురుదేవులు ప్రవచించారు. వారు "ధ్యాన స్వరూపం" గురించి తెలియజేశారు. ధ్యానం అంటే మనస్సును శృతి చేయటం అన్నారు. వీణ యొక్క తీగలను ఎలా "రిక్వయిర్డ్ టెన్షన్"లో ఉంచి శృతి చేస్తామో అలాగే మనస్సు కూడా "Required Tension"లో ఉండటమే ధ్యానం అని తెలిపారు. పూజల ఆవశ్యకత కొంత వరకే ఉన్నది. ఒకానొక మానసిక స్థితికి చేరిన తర్వాత మన లోపలి భగవంతుడే మనకు "మార్గదర్శకం" చేస్తాడు. "సర్వధర్మాన్ పరిత్యజ్య" అనే స్థితికి

చేరే వరకూ మనకు ఒక Physical గురువు ద్వారా మార్గదర్శనం జరుగుతుంది. అలాంటప్పుడు భాష, దేశం, కాలం లాంటి అవధులన్నీ దాటిపోతాడు.

గురువుగారి హృదయంలో ఉండటం అంటే Surrender అవటం. శిష్యులవ్వటం చాలా కష్టం. Followers చాలా మంది ఉంటారు. కాని శిష్యులు ఒక "Hand full" మాత్రమే ఉంటారు. "IAM A Realised Soul. I Require No Development. I Came Here to Develop you" అని చెప్పగలిగిన గురువు (మాస్టర్ సి.వి.వి) మనని స్వీకరించటం మన అనేక జన్మల సుకృతమన్నారు. ధ్యానం బాగా రావాలి అంటే ప్రతి పని యందు భగవంతుడి ప్రజ్ఞ పని చేస్తుందని. మనసా, వాచా కర్మణా నమ్మం కావాలి. Childlike Behaviour కావాలి. వదలాల్సిన వాటిని వదిలేయాలంటే ధైర్యం కావాలి. "ధ్యానం చేసే స్థితి నుండి మనలో ధ్యానం జరిగే స్థితి రావాలి" అని చెపుతూ వారి ప్రవచాన్ని ముగించారు.

అనంతరం అల్పాహార విరామ సమయంలో శ్రీమతి రజని, శ్రీమతి లక్ష్మి గార్ల సంగీత కచేరి జరిగినది.

8.45 ని॥లకు శ్రీ రమేష్‌రాజుగారి ఉపన్యాసం జరిగినది. వారు మాట్లాడుతూ ఈ రోజు సుదినం ఎందుకంటే ఈ యోగం మొదలయి 99 సంవత్సరాలు అవటం. ఈ యోగ సాధకులలో చాలా మందిలో అనేక మార్పులు వచ్చాయి. మనలో వచ్చిన మార్పులు కాకతాళీయం అనుకుంటాం కానీ, ఈ యోగ సాధ



C.V.V. (June) (2009).p65 Shreesai Graphics Finals 14

కులకు అది మాస్టరు గారు సంకల్పించి తీసుకువస్తున్న మార్పు. Individual నుండి బ్రహ్మాండం దాకా తీసుకు వస్తున్న మార్పు. అయితే ఈ మార్పేమిటి? ఎలాంటి మార్పులకు లోనవుతున్నాము? అని మనకు మనం ఆలోచించుకోవటానికి, ఒకరి అనుభవాలు ఒకరు పంచుకోవటానికి ఇలా ప్రతి సంవత్సరం అందరము మాట్లాడుకోవాలి అని వివరించారు.

తర్వాత శ్రీ రవిశంకర్ మాట్లాడుతూ మనకై మనం మారలేము "ఆయన" మారుస్తారు అన్నారు. శ్రీ గణేశ్ గారు మాట్లాడుతూ సత్సంకల్పం సరియైన మార్గంలో చేస్తే అన్ని కోణాలు clean అయి జబ్బు తగ్గి cure వస్తుంది. కానీ చిన్న అనుమాన బీజంతో వికల్పం జరిగితే చాలు జబ్బు తగ్గదు అన్నారు.

శ్రీ కె.ఎస్. శర్మగారు మాట్లాడుతూ కర్మ Evoperation ఇక్కడ (అంటే ఈ యోగంలో) చాలా త్వరగా జరుగుతుందని అన్నారు. శ్రీ యోగా నంద్‌గారు "Soul Elevating Process" ఈ యోగమే అన్నారు.

శ్రీ వడ్డి రామ్ ప్రసాద్‌గారు మాట్లాడుతూ "నాలో వస్తున్న మార్పు బాగానే ఉన్నది కానీ అది ఎంత వరకు బాగున్నది తెలియటం లేదు. యోగంలో చేరిన 5 సంవత్సరాల తర్వాత Transformation మొదలైంది. బుద్ధి Direction లో జరుగక పనులన్నీ వేరే విధంగా జరుగుతున్నాయి. నేను అనే అడ్డుగోడ పోయింది. కష్టం, సుఖం తేడా లేదు. ఈ అనంత విశ్వంలో నేను కూడా ఒక Entity అని తెలుస్తోంది.

శ్రీ వెంకట్రామయ్య గారు మొదట్లో ఏ గురువునూ నమ్మేవాడిని కాననీ, కానీ ఇపుడు Negative thoughts అన్ని పోయాయని అన్నారు. తర్వాత శ్రీ రాఘవరావుగారు, శేషారావు గారు, కిషోర్ గారు, శ్రీమతి సరోజిని గారు తమ అనుభవాలను తెలియచేశారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటకు ప్రేయరు జరిగినది. ఆ తర్వాత అందరూ భోజనానం తరం కొంతసేపు విశ్రాంతి తీసుకొన్నారు.

సాయంత్రము 5 గంటలకు శ్రీ రమేష్‌రాజు గారి ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైనది. వారు ప్రసంగిస్తూ Acceptance & Surrenderence అనే రెండూ చాలా ముఖ్యమైన విషయాలన్నారు. "ఔను", "కాదు" అన్నవి చాలా చిన్న పదాలు కానీ వాటిని మనస్ఫూర్తిగా వాడటం చాలా కష్టం. మనం surrender అవుతాం కానీ అందులో Absolute surrenderence అనేది ఉంటుందా? అసలీ "Absolute, Complete అలాంటి Adjectives లేకుండానే surrender అవటం వీలుపడదా? మాస్టరు గారు మనకి ఎంతో స్వేచ్ఛ ఇచ్చారు కానీ, దానిని ఎంతవరకూ మనం సద్వినియోగం చేస్తున్నాము? Master plan ని అనుసరిస్తున్నామా? "Negativity is the gap between master's plan and our plan దానిని అధిగమించటానికి ఒక్కటే మార్గం. అదే Acceptance of surrenderence. మానవుణ్ణి మానవుడిగా తీర్చిదిద్దటానికే ఈ యోగం వచ్చింది. (Bring Back the Human Qualities). Normally ఎక్కడ ఉంటే అక్కడ ఆనందం, ఆరోగ్యం,



C.V.V. (June) (2009).p65 Shreesai Graphics Finals 15

ఉంటాయి. అదే యోగలక్ష్యం అని ముగించారు.

తర్వాత శ్రీ పురుషోత్తం గురుదేవులు మాట్లాడుతూ మనం ఏ సాధన చేసినా గమనించవలసిన విషయాలు మూడున్నాయి. అవి 1) Inner Development, 2) ముఖంలో చెరగని చిరునవ్వు. 3) Selfless service. అపుడే Positiveness, Aura, will power అన్నీ పెరుగుతాయి. అపుడు ఏమైనా సమర్థవంతంగా చేయగలం అని అన్నారు.

తదనంతరం శ్రీ శేషారావు గారి బృందం శ్రీ మాష్టరు సి.వి.వి గారిపై శ్రీహనుమంతరావు గారు, శ్రీ వీరయ్యగారు రచించిన గీతాలను ఆలపించి, శ్రోతలను ఆనందంలో ముంచెత్తారు. తర్వాత శ్రీ యోగానంద్ గారి వందన సమర్పణతో ఆనాటి కార్యక్రమాలు ముగిశాయి.

మాస్టర్ సి.వి.వి నమస్కారమ్

From
P. Purushotham,
Master C.V.V. Yoga Centre,
Maitreya, Vasavi Nagar, Vijayawada.

## భృక్తరహిత తారక రాజయోగ శతాబ్ది ప్రారంభ యోగ సమావేశముల నివేదిక

ప్రతి సంవత్సరము మాదిరిగానే ఈసారి కూడ, 2009 మే 29, 30, 31 తేదీలలో పిడుగురాళ్ల యోగస్కూలులో ప్రార్థనా సమావేశములు జరిగినవి. మన యోగము ప్రారంభమయి 99 సంవత్సరములు పూర్తి అయి నూరవ సంవత్సరము ప్రారంభమున జరిగిన ఈ విశిష్ట యోగ సమావేశములలో సాధకులు మిక్కిలి ఉత్సాహముతో పాల్గొనిరి. ఆ మూడు రోజులలో సాధకులు జనరల్ ప్రేయర్, మెరిడియన్ ప్రేయర్‌తో బాటు, మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్ కోర్సు (62 ప్రేయర్స్), టెస్ట్ కోర్స్ (మాస్టర్స్ కోర్స్) శుక్ర, శనివారములలో, 13 ప్లానెటరి ఫోర్సెస్, సెవెన్ ఎడ్జస్ట్‌మెంట్స్, "ఇవేపొరేషన్ ఆఫ్ ఫారిన్ మేటర్" కొరకు 'యం' కోర్సులోని కొన్ని ప్రత్యేక ప్రార్థనలు, 'టి' ఫ్లో కోర్సు, ఎర్త్ మోల్డింగ్ ప్రిన్సిపుల్స్, యోగములు (రాజయోగ, తారక రాజయోగ అంతర్భాగములైన 12 యోగములు), ఆరోగ్య ప్రార్థనలు – సాధకులు ప్రాక్టీస్ చేసిరి. 29వ తేదిన (మన యోగము ప్రారంభమైన రోజు) మే 30వ తేదీన (మాస్టర్ గారికి 'ఆరిజిన్'తో లింకు ఏర్పడిన రోజు) సాయంత్రం 8.30 ని॥లకు ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. ఆయా కోర్సులు, ప్రార్థనలు, ప్రాక్టీస్ చేయుటకు ముందు, వాటి ప్రాముఖ్యతను గురించి, క్లుప్తముగా సాధకులకు వివరణ ఇవ్వటము జరిగింది. ప్రతిరోజు మూడు



C.V.V. (June) (2009).p65 Shreesai Graphics Finals 16

సెషన్స్ (విడతలుగా) ఉదయం 7.30 నుండి 9.00 వరకు, 4.00 నుండి 5.00 వరకు, సాయంత్రం 7.30 నుండి 9.00 వరకు ప్రార్థనలు జరిగినవి. ప్రతి సెషన్‌లో ప్రార్థనల అనంతరము లోకకల్యాణము కొరకు, విశ్వశాంతి కొరకు ప్రార్థనలో సాధకులు పాల్గొనిరి. 31వ తేది సాయంత్రం 9.00 గంటలకు, యోగ సమావేశములు సంపన్నమయ్యెను.

మాస్టర్ నమస్కారమ్

## REGULAR MEMBERS 2009

(Contd. from No. 03 - 09)

1. Sri P. Bhavanarayana, Khammam
2. Sri M.S.K. Phanindra Rao, Jyothinagar
3. Sri Lankapalli Ramadas, Kakinada
4. Sri V.V.R. Jagadiswara Rao, Cheddada
5. Sri P. Purushotham, Vijayawada
6. Sri B.V. Krishna Rao, Tenali
7. Sri Dr. N. Siva Kumar, Tenali
8. Sri S. Ramachandraiah, Ananthapuram